
- పర్యతగిరిలో లబోదిబోమంటున్న రైతులు
- డీలర్‌పై చర్యలు కోరుతూ పోలీసులకు ఫిర్యాదు

వివరాలు 7లో...

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జనగామ

శుక్రవారం 24 అక్టోబరు 2025

5



పనులు వేగవంతం చేయాలి

సమీక్షా సమావేశంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను వేగంవంతం చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. బ్రిడ్జిలు, డ్రైనేజీల నిర్మాణాలను పూర్తి చేయాలని, కాంట్రాక్టర్లు పనులు చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. బీటీ మేయింటనెన్స్ రూరల్ రోడ్లను (ఎం.ఆర్.ఆర్) అధికారులు పూర్తి అయ్యేలా పని చేయాలని అన్నా రు. అదే విధంగా కన్‌స్ట్రక్షన్ రూరల్ రోడ్ల (సీ.ఆర్.ఆర్) పనులు ప్రారంభిం చి పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో పీఆర్‌డీఈ రామలింగాచారి, ఏఈ శ్రీనివాస్, కాంట్రాక్టర్లు ఉన్నారు.

సీతంపేట.. పూల వనమాయే..

- గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ
- ముగిసిన నేతకానీల దీపావళి బతుకమ్మ
- ఆటపాటలతో సందడిగా మారిన చెరువు గట్టు

7



సీతంపేటలో దీపావళి బతుకమ్మ వేడుకలు



వడి వడిగా అడుగులు

గ్రంథాలయాలకు మహర్దశ..

- జిల్లాలో పది గ్రంథాలయాలు.. ఏడింటికి సొంత భవనాలు
- స్టేషన్‌ఘన్‌పూర్ లైబ్రరీకి భవన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు
- అందుబాటులో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు



రఘునాథపల్లి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాల అభివృద్ధికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇన్నాళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్న లైబ్రరీలకు నూతన భవనాలకు నిధుల మంజూరు చేయడంతో పుస్తక ప్రేమికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు.. నిరుద్యోగులకు పట్టుకొమ్మల్లాంటి గ్రంథలయాలను అభివృద్ధి చేసే యోచనలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటోంది. జిల్లాలో 12 మండలాలు ఉండగా..`పది మండలాల్లో గ్రంథాలయాలున్నాయి.. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరయ్యాయి. జిల్లాలోని పది గ్రంథాలయాలలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, బచ్చనపేట, నర్మెట, లింగాలఘణపురం మండల కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలకు సొంత భవనాలున్నాయి. రఘునాథపల్లి, జఫర్‌గడ్ గ్రంథాల యాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. జనగామ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ నూతన భవన నిర్మాణం కోసం రూ.3 కోట్ల నిధుల మంజూరు నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లిలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు కేటాయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేగాకుండా పోటీ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్, జనరల్ నాలెడ్జికి సంబంధించిన మెటీరియల్ విద్యార్థులకు అందుబాటులో ఉంది.

భవనాల నిర్మాణానికి సత్వర చర్యలు : మారజోడు రాంబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్



గ్రంథాలయ భవనాల నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య సహకారంతో రూ.2 కోట్ల వ్యయంతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించి జిల్లా కేంద్రంలో ఆధునిక వసతులతో కూడిన గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.3 కోట్లు, అలాగే రఘునాథపల్లిలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ.50 లక్షల మంజూరు కోసం కృషి చేస్తా.

మౌలిక వసతుల కల్పన..

గ్రంథాలయాలకు వచ్చే విద్యార్థులు, పుస్తక పాఠకులకు కనీస వసతులు లేక ఇబ్బందులు పడేవారు. బల్లలు, కుర్చీలు, ఫ్యాన్లు, తాగనీరు, టాయిలెట్లు తదితర సౌకర్యాలను కొన్ని గ్రంథాలయాల్లో సమకూర్చారు. మిగతా వాటిలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. దీంతో నిరుద్యోగులకు గ్రంథాలయాలు స్టడీ సెంటర్లుగా రూపాంతరం చెందనున్నాయి. ప్రైవేటు సెంటర్ల కన్నా గ్రంథాలయాలే మేలు అన్నట్లుగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలకు కల్పించేలా ప్రభుత్వం యోచిస్తోంది.



రఘునాథపల్లిలో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయం, అందులో చదవడానికి సిద్ధంగా ఉన్న పుస్తకాలు

నేషనల్ హైవేపై ప్రత్యేక నజర్

- ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపైన రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాల నివారణకు ప్రత్యేక నజర్ పెట్టి కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం సీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును, స్టేషన్‌లో వివిధ ఫైళ్లు, నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి కేసులు ఎక్కువగా నమోదవుతు న్నాయని అడిగి తెలుసుకున్నారు. సెక్టార్లు, సెక్టార్ల పరి ధిలో ఎస్సైలు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. రౌడీషీట ర్లుగా నమోదైన వారు, అనుమానితులుగా నమోదైన వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరు, వారు విధులు నిర్వహించే సమయాల వివరాలు అడి గారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతీ స్టేషన్ అధికారి రౌడీషీట ర్ల ఇళ్లను సందర్శించి వారి స్థితిగతులను ప్రత్యేకంగా ఆరా తీయాలని సూ చించారు. సైబర్ నేరాలకు గురై ఇబ్బందులు పడుతున్న బాధితులు ఎక్కు వ మొత్తంలో ఉన్నప్పటికీ వారికి సరైన న్యాయం జరగడం లేదనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా దర్యాప్తును లోతుగా చేపట్టి ఆత్మస్థైర్యాన్ని కలిగించాలన్నారు. రైల్వేస్టేషన్ ఉన్నందున గంజాయి తరలింపు జరిగే అవకాశం ఉంటుందని, గంజాయిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. డీసీపీ రాజమ హేంద్రనాయక్, ఏసీపీ భీమాశర్మ, సీఐ జి. వేణు, ఎస్సైలు వినయ్‌కుమార్, రమేష్, మనిషా పాల్గొన్నారు.



వివిధ కేసుల్లో పట్టుబడిన బైక్‌లను పరిశీలిస్తున్న సీపీ

సాంకేతిక సందడికి వేళాయె

- టెక్నోజియాన్-2025 కోసం 'నిట్' ముస్తాబు
- నేటి నుంచి 2 రోజుల పాటు ఉత్సవం
- దేశవ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థుల రాక
- వివిధ అంశాలపై 50 ఈవెంట్ల నిర్వహణ
- ముఖ్యఅతిథిగా హాజరవుతున్న చినాబ్ బ్రిడ్జి నిర్మాణ నిపుణురాలు ప్రొఫెసర్ మాధవీలత

7



హనుమకొండలోని నిట్‌లో విద్యార్థుల సందడి





మేడారంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులు

మేడారంలో పనుల జాతర

దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న పగిడిద్దరాజు గద్దె

- చురుగ్గా సాగుతున్న శాశ్వత నిర్మాణాలు
- శరవేగంగా దేవస్థానం, రోడ్ల విస్తరణ పనులు
- వంద రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించిన సీఎం రేవంత్‌రెడ్డి
- మహా జాతర వరకు మారనున్న రూపురేఖలు!

తాడ్వాయి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో మేడారం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. వంద రోజుల్లో పనులను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో ముమ్మరమయ్యాయి. వందలాది ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా రాతి కట్టడాలను శాశ్వత పనులు చేపడుతున్నారు. ఇందుకు ప్రత్యేక మాస్టర్‌ప్లాన్‌ను రూపొందించారు. అభివృద్ధి పనులు ప్రారంభించిన 10రోజుల సమయంలో బేస్‌మెంట్ స్థాయి పనులు 50శాతం పూర్తయ్యాయి. పగిడిద్దరాజు, గోవిందరాజుల నూతన గద్దెల ఏర్పాటుకు, దేవస్థానం చుట్టూ ప్రాకారం నిర్మాణానికి, రహదారుల విస్తరణ, అంతర్గత రోడ్లకు ఇరువైపులా డ్రైయినేజీ, వనం రోడ్డుకు సీసీ నిర్మాణం, ఊరట్టం నుంచి కాల్వపల్లి బీటి రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మహాజాతర 2026 జనవరి 28 నుంచి 3 1వరకు జరగనుంది. ఇంకా 97 రోజుల సమయం ఉంది. ఈ నేపథ్యంలో జనవరి 20వ తేదీ లోగా పనులు పూర్తి కావాలని మంత్రులు పొంగులేటి శ్రీనువాస్‌రెడ్డి, ధనసరి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు కాంట్రాక్టర్లతో పనుల్లో వేగం పెంచారు.

మహా జాతర నాటికి మేడారానికి కొత్త రూపు సంతరించుకోనుందని తెలుస్తోంది. సమ్మక్క-సారల మ్మల దేవస్థానం శాశ్వత అభివృద్ధికి ప్రభుత్వం రూ. 101కోట్లు నిధులు కేటాయించగా, ముందుగా రూ. 51కోట్లు మంజూరయ్యాయి. దీంతో దేవస్థానం లో నూతనంగా గోవిందరాజులు, పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణం, దేవస్థాన ప్రాంగణానికి చుట్టూ ప్రాకారం, దేవస్థానం చుట్టూ ప్రత్యేక విశాలమైన రోడ్డు ఏర్పాటు, అతిథి గృహ నిర్మాణం, పూజా మందిరాల మరమ్మతులు వంటి శాశ్వత పనులు చేపడుతున్నారు. ఇవి ప్రస్తుతం బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయి.



దేవస్థానం చుట్టూ నిర్మిస్తున్న నూతన ప్రాకారం

అదేవిధంగా మహాజాతరలో భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రహదారుల విస్తరణ పనులు జరుగుతున్నాయి. మేడారం పరిసరాల్లో రూ. 42కోట్లతో రోడ్ల విస్తరణ, మరమ్మతుల పనులు చేపట్టారు. నార్లాపూర్ శివారు చింతల్ ఎక్స్ రోడ్డు నుంచి మేడారం శివరాంసాగర్ ఆర్టీసీ వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి.

అదేవిధంగా మహాజాతరలో పూజారులకు ముఖ్యమైన రహదారి వనంరోడ్డు అభివృద్ధిలో భాగంగా రూ. 1.30 కోట్లతో 400 మీటర్ల సీసీ పనులు చేపట్టారు. అలాగే మహాజాతరలో భక్తుల ట్రాఫిక్ మళ్లింపునకు కాల్వపల్లి నుంచి ఊరట్టం వరకు రూ. 8కోట్లతో బీటీరోడ్డు పనులు చేపట్టారు. కాల్వపల్లి నుంచి మేడారం రోడ్డు చెక్‌పోస్టు వరకు నాలుగు కిలో మీటర్ల మేరకు రూ. 2.50కోట్లతో పనులు చేపట్టారు. దీనితో మేడారం పరిసరాల్లో అభివృద్ధి పనుల జాతర నెలకొంది. వీటిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని మంత్రులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1)మెసర్స్ అన్నపూర్ణ ఎంటర్‌ప్రైజెస్ పి. నం.4-105-4, బాలాజీ నగర్, ఎనుమాముల, వరంగల్-506002. నం.2) శ్రీ ఎమ్.బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగం, ఇ.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. నం.3) శ్రీమతి బోదకుంట్ల శ్రీలత, భర్త బోదకుంట్ల రవి శంకర్, ఇ.నం.11-22-588, ప్రతాపరుద్ర వీధి, కాశిబుగ్గ, వరంగల్-506002. వారి నుండి 30.06.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 29.06.2025 నాటికి రూ.81,18,446/- (రూపాయలు ఎనభై ఒక్క లక్షల పద్దెనిమిది వేల నాలుగు వందల నలభై అరు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి

షెడ్యూలు-E: (శ్రీ ఎం. బోదకుంట్ల రవి శంకర్, తండ్రి ముత్తిలింగంకు చెందిన ఆస్తి)
రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు వరంగల్ (అర్బన్) సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని వరంగల్ అర్బన్ జిల్లా & మండలం, మెట్టువాడ రెవెన్యూ గ్రామం యొక్క సర్వే నం.526లో 1240.00 చ.గ.లు లేదా సరిసమాన 1036.76 చ.మీ.ల విస్తీర్ణ ఖాళీ ప్లాట్ నం.లు 18,19,20,21,22 &23 యావత్తు. సరిహద్దులు: తూర్పు: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్, పశ్చిమం: 30 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్. ఉత్తరం: ఖాళీ ప్లాట్ నం.లు 17 & 24. దక్షిణం: 40 అడుగులు-0 అంగుళాల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర: రూ. 1,10,00,000/-
(రూపాయలు ఒక కోటి పది లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
17-11-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002. టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, వరంగల్ శాఖ, నం.9-10-2, జె.పి.ఎన్.రోడ్, వరంగల్-506002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 0870-2421124, సెల్ నం. 9347205227లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ట్రాన్స్‌ఫర్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి.11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 22-10-2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



ఒగ్గు కళాకారులను అభినందిస్తున్న తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి

జాతీయ ఏకతాదివస్‌కు ఒగ్గు కళాకారులకు ఆహ్వానం

లింగాలఘణపురం, అక్టోబరు23(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్ కేంద్రంగా కెవాడియా వేదికపై జరుగుతున్న రాష్ట్రీయ ఏకతాదివస్ కార్యక్రమానికి లింగాలఘణపురం మండలం మాణిక్యాపు రానికి చెందిన ఒగ్గు డోలు కళాకారులకు గురువారం ఆహ్వానం అందింది. భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఏకతాదివస్ కార్యక్రమంలో ఒగ్గుడోలు విన్యాసాలకు అవకాశం దక్కింది. ఇందుకోసం చండీశ్వర ఒగ్గుకళా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రఖ్యాత ఒగ్గుడోలు కళాకారుడు ఉస్తాద్ ఒగ్గు రవికి ఆహ్వానం అందగా తన శిష్యులు చౌదరిపల్లి ఉపేందర్, మరికుక్కల అశోక్, చౌదరిపల్లి ప్రశాంత్‌లను గుజరాత్ కార్యక్రమానికి ఎంపిక చేశారు. కాగా రాష్ట్రీయ ఏకతాదివస్ కార్యక్రమానికి ఒగ్గు కళాబృందం ఎంపిక కావడానికి కృషి చేసిన తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహ్మారెడ్డికి ఒగ్గు కళాకారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆరోగ్య కేంద్రాల సేవలను వినియోగించుకోవాలి

జనగామ డీఎంహెచ్‌వో మల్లిఖార్జున్‌రావు



ఆస్పత్రితో మహిళలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని డీఎంహెచ్‌వో మల్లిఖార్జున్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులతో మాట్లాడారు. కాగా గర్భిణులను పరీక్షించేందుకు గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవం కోసం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు రావాలన్నారు. విధుల పట్ల వైద్యులు, ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి సృజన, ప్రసన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్‌బంకులో అధికారుల విచారణ

మల్హర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం తాడిచర్లలోని ఓ పెట్రోల్‌బంకులో గురువారం పంచాయతీ అధికారులు విచారణ చేపట్టారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి తనిఖీ చేశారు. పెట్రోల్‌బంకు ఏ సంవత్సరంలో ప్రారంభమైంది, ఎన్‌వోసీ ఉందా? తదితర విషయాలను ఆరా తీశారు. దీనిపై జిల్లా అధికారులకు నివేదిక సమర్పించినట్లు తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్వహణపై పలు ఆరోపణలు రావడంతో నాలుగు రోజులుగా వివిధ శాఖల అధికారులుసందర్శించి వివరాలను సేకరించి ఉన్నతాధికారులు నివేదిక పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు తీసుకునే చర్యలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



WANTED

★ Wanted Typist's and PRO'S to work in a Reputed Diagnostic Center Hanamkonda with Good Communication Skills .Cont.No: 9700288200, 9676042022 & 9393113929.

AJW-7689

WANTED

★ అకౌంటెంట్ (Tally నాలెడ్జ్), టాక్స్ ఆడిటర్లు (GST, IT నాలెడ్జ్) మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన, డ్రైవర్ వెంటనే కావలెను. మంచి జీతం .సం॥ప్ర॥ 9440015555

AJW-27980

పద్మశాలి మ్యారేజ్ బ్యూరో

★ దేశ,విదేశీ సంబంధాలు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ, ప్రైవేటు మొదటి/రెండవ సంబంధాలకు సంప్రదించండి L.N. స్వామి, A1 మటన్ షాపు పైన కుమర్‌పల్లి, హన్మకొండ, సెల్.నెం: 98494 46791

AJW-257017

PLOTS FOR SALE

★ Kuda Plots for Slae City కి అతి దగ్గరలో Kuda Plots ఉన్నవి. ప్రారంభ ధర గజా॥ 8000 నుండి 100% వాస్తు ,100% గ్యారెంటీ.రండీ చూడండీ అ తరువాతే కొనండి. టి.రవి. సం॥ప్ర॥ 9533398666

AJW-7688

FLATS FOR SALE

★ East Facing 3 BHK Flats for Sale Flat No. 302 (1721 Sft) Flat.No:401 (1674) Raka Height Apartments, Near St.Peters Pharmacy College Hanamakonda. Cell: 9704114498

AJW-243534

FLAT FOR SALE

★ Fathima Nagar, Near NIT, Apna Residency, Flat No-301, 2 BHK, 1000 sft. Flat for sale Contact : 8074874703

AJW-243533

PROPERTY TO RENT

★ **RENT: 1830 sft. Space Available in 2nd** and 3rd Floors each with Tiles for Negotiable Rent / Lease for Commercial purposes like Office, Bank, Functions, Cafes, Supermarket., Lift, Toilet etc. available. Venue: ORR, Mucherla Rd, Hanamkonda. **M: 9818108515**

AJH-3241

TO-LET

★ హన్మకొండ అశోక కాంప్లెక్స్‌లో నిర్మాణం అవుతున్న 1080X4=4320 Sft గల నూతన కమర్షియల్ భవనం ఏదైనా ఆఫీస్‌లకు / షాపులకు కిరాయికి ఇవ్వబడును. సం॥ప్ర॥ 7989508667, 9885312160

AJW-243530

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
9985411677

వరంగల్
9949638376
9985408173

జనగామ
9866431354

మహబూబాబాద్
9985418040

తొర్రూర్
9985418040

నర్సంపేట
9949638376

భూపాలపల్లి
9985401232

పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ



ముచినిపర్తిలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

చిట్యాల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ స్థానిక అధికారులను ఆదేశించారు. మండలంలోని ముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. తాపీ మేస్త్రీలు, కూలీలను తీసుకొచ్చి చివరి దశలో ఉన్న పనులను పూర్తి చేయించాలన్నారు. మోడల్ గ్రామంలో మంజూరైన 45 ఇళ్లకు 25 ఇళ్ల పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. మిగిలిన ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడి పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. గ్రామైక్య సంఘాల ద్వారా ఒక్కో లబ్ధిదారురాలికి రూ. లక్ష రుణం ఇప్పించాలని, ప్రభుత్వం నుంచి బిల్లులు రాగానే తిరిగి చెల్లిస్తారని ఇన్‌చార్జి ఏపీఎం గుర్రం రాజేందర్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, ఎంపీడీవో జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీవో రామకృష్ణ, ఆర్ఐ రాజేందర్, పంచాయతీ కార్యదర్శి మహేష్ ఉన్నారు.



కుప్పకూలిన పాఠశాల సజ్జ

పాఠశాలలో కుప్పకూలిన సజ్జ

తప్పిన పెను ప్రమాదం

మహదేవపూర్ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని రాపల్లి కోట ప్రాథమిక పాఠశాలలో సజ్జ ఆకస్మాత్తుగా కూలింది. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. పాఠశాలలో సుమారు 35 మంది విద్యార్థులు ఉండగా భోజనం టైమ్‌లో క్లాస్ రూమ్ నుంచి వారు బయటకు వచ్చే కొన్ని నిమిషాల ముందే ఇది చోటుచేసుకుంది. పాఠశాల వరండాలోని సజ్జ ఒక్కసారిగా కూలిపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు భీతిల్లిపోయారు. తృటిలో ప్రాణ నష్టం తప్పిందని, ఆ సమయంలో విద్యార్థులు బయటకు వస్తే పెనుప్రమాదమే జరిగేదని ఉపాధ్యాయులు అంటున్నారు.

బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు రమేష్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

పాలకుర్తి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారతీయ జనతాపార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో గురువారం ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి రమేష్ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హామీని నిలబెట్టుకుంటామని చెప్పి గొప్పలకు పోయి బోర్లపడ్డారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెడితే బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే హైకోర్టులో కేసు వేయించి నిలిపివేయించిది సీఎం రేవంత్‌రెడ్డి కాదా అని ధ్వజమెత్తారు. ఇతర మతానికి చెందిన వారిని బీసీలలో కలపడం ఏమిటని ప్రశ్నించారు. ఇతర మతానికి చెందిన బీసీల నుంచి తొలగిస్తే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టడానికి బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్, బాగాల నవీన్‌రెడ్డి, సతీష్, వేల్పుల దేవరాజ్, సంతోష్, శివకృష్ణ, గోనె అమరేందర్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన ప్రత్యేక అధికారి



ఇంటి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

భూపాలపల్లిటౌన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను మునిసిపల్ ప్రత్యేక అధికారి, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంతో నాణ్యతా ప్రమాణాలతో చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం సూచించిన మేరకు నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నిర్మాణాల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, టీపీవో సునీల్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో హిందువులకు రక్షణ కరువు

బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రామరాజు



బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

ఏటూరునాగారం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువులకు రక్షణ కరువైందని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు విమర్శించారు. గోరక్షకుడు సోనా సింగ్‌పై ఎంఐఎం నాయకుడు ఇబ్రహీం చేసిన దాడికి వ్యతిరేకంగా ఏటూరునాగారం బస్టాండ్ కూడలిలో బీజేపీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో హిందువులకు రక్షణ లేకపోవడం వల్లే నిజామాబాద్‌లో కానిస్టేబుల్ హత్య, హైదరాబాద్‌లో గో రక్షకుడిపై దాడి లాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వావిలాల జనార్దన్, బీజేపీ మండల అధ్యక్షుడు వినుకొల్లా చక్రవర్తి, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రెల ఎల్లయ్య, స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడిచర్ల రాజశేఖర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్టు

వరంగల్ క్రైం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ పేరుతో ప్రజల నుంచి రూ.1కోటి వరకు వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు హనుమకొండ సీఐ శివకుమార్ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లాకు చెందిన రామిడి సంపత్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో తక్కువ ధరకు భూములు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి 2021 సంవత్సరం నుంచి ప్రజల నుంచి రూ.1కోటి వసూలు చేసి భూములు చూపెట్టక పోవడంతో జనవరిలో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు అప్పటినుంచి పరారీలో ఉండగా, గురువారం హనుమకొండ బస్టాండ్‌లో పట్టుబడ్డాడు. అదుపులోకి తీసుకుని విచారించగా ప్రజల నుంచి తీసుకున్న కోటి రూపాయలను ఆన్‌లైన్ గేమ్‌ల్లో పెట్టి నష్టపోయానని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

5వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్

గోవిందరావుపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి మోడల్‌స్కూల్/కళాశాల విద్యార్థులకు 5వ బెటాలియన్ ఆధ్వర్యంలో గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా విద్యార్థులు తుపాకులు, ఆయుధాలను వీక్షించారు. వాటి పనితీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ నివారణ అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్‌రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గందు కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆయుధాల పనితీరు గురించి వివరిస్తున్న పోలీసులు

కాళేశ్వరంలో కార్తీక పూజలు



కాళేశ్వరంలో ఉసిరి చెట్టు కింద వత్తులు వెలిగిస్తున్న భక్తులు

మహదేవపూర్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకాళేశ్వర ముక్తీశ్వరాలయంలో భక్తులు కార్తీకమాస పూజలు గురువారం ఘనంగా చేపట్టారు. లక్షవత్తుల పూజతో పాటు లక్షరూపాయల రక్షబంధ పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టు కింద సామూహిక లక్షవత్తులను వెలిగించి బ్రాహ్మణులకు ఉసిరికాయ దానాలు చేశారు.

రెండు జిల్లాలను ఏకం చేయాలి

రిటైర్డ్ ప్రొఫెసర్ కె.వెంకటనారాయణ



తెలంగాణ రైతు భవన్‌లో మాట్లాడుతున్న వెంకటనారాయణ

గిర్మాజిపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హనుమకొండ, వరంగల్ జిల్లాలను కలిపి వరంగల్ మహానగరాన్ని పునర్నిర్మించాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక నాయకుడు, రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న ఆశలు నీరుగారాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన వరంగల్ అబ్బనికుంటలోని తెలంగాణ రైతు భవన్‌లో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా విడగొట్టి చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. ఖైదీలకు ఉపాధి శిక్షణతో అనేక ఉత్పత్తులను ప్రపంచానికి అందించిన వరంగల్ సెంట్రల్ జైల్‌ను కూల్చిన గత ముఖ్యమంత్రి కేసీఆర్ 70 ఎకరాల జైల్ స్థలాన్ని 1200 కోట్ల రుపాయలకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు తాకట్టు పెట్టారని ఆరోపించారు.

వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాలతో కూడిన ట్రైసిటీని రెండు జిల్లాలుగా విడగొట్టడంతో నగరం అభివృద్ధిని కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల క్రితం ప్రకటించిన వరంగల్-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ ఊసే లేకుండా పోయిందని అన్నారు. వరంగల్ మహానగరాన్ని ఒకే జిల్లాగా కలిపి అభివృద్ధి చేయాలని సూచించారు. సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కోఆర్డినేటర్ సోమ రామ్మూర్తి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షుడు అంశాల్ రెడ్డి, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి గడ్డం శరత్, బొల్లు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఖానాపురం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో నలుగురికి స్వల్పగాయాలైన సంఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని మంగళవారిపేట శివారులో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ నుంచి ములుగుకు వెళుతున్న కారు మంగళవారిపేట శివారులో ఎదురుగా వచ్చిన గేదెలను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన హరికృష్ణ, రవి, శ్యామల, విజయలక్ష్మిలకు స్వల్పగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు సందర్శించి వివరాలు సేకరించారు.

నిర్మాణ్ సంస్థతో ఆర్ట్స్ కాలేజీ ఎంవోయూ

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నిర్మాణ అనే సంస్థతో ఎంవోయూ కుదుర్చుకుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి తెలిపారు. గురువారం కళాశాలలో సంస్థ ప్రతినిధులతో ఆమె రెండేళ్లకు ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనేక సంస్థలతో సంబంధం కలిగి నిర్మాణ సంస్థతో ఎంవోయూ చేసుకోవడం వల్ల కళాశాల విద్యార్థులకు ట్రైనింగ్‌తోపాటు రిక్రూట్‌మెంట్ అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ సురేష్, కాలేజ్ ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.జితేందర్, సభ్యులు రాజేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
పత్తి	6810	5300
మక్కలు	1825	1521
కందులు	5852	3022
పెసళ్లు	4122	3022
పల్లికాయ (సూక)	6100	3500
పల్లికాయ (పచ్చిది)	4700	3420
పసుపు (కాడి)	10958	8699
పసుపు (గోల)	10157	8906
తేజ మిర్చి	12000	9500
తేజ ఏసీ	-	-
వండర్‌హాట్	-	-
వండర్‌హాట్ ఏసీ	16800	12000
యూఎస్341ఏసీ	15849	9000
దీపిక	-	-
సింగిల్‌పట్టి ఏసీ	-	-
తాలు మిర్చి	6000	4000

- వరంగల్ వ్యవసాయం

గుండెపోటుతో కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ మృతి

నర్మెట, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి(75) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. నర్మెట మండలంలోని మచ్చుపహాడ్‌కు చెందిన కుమారస్వామి 1978లో వార్డు సభ్యునిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, 1985 నుంచి 1990 వరకు ఉపసర్పంచ్‌గా, 1990 నుంచి 1995 మొదటి సారి సర్పంచ్‌గా, 1995 నుంచి 2001 వరకు రెండోసారి సర్పంచ్‌గా, 2004 నుంచి 2006 వరకు పీఏసీఎస్ డైరెక్టర్‌గా(డైరెక్టర్ పదవికి రాజీనామా చేసి) 2006 నుంచి 2011 వరకు మూడో సారి సర్పంచ్‌గా 2011 నుంచి 2013 వరకు కొమురవెల్లి దేవస్థాన చైర్మన్‌గా పదవులు చేశారు. కాంగ్రెస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేశారు.

కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



కుమారస్వామి(ఫైల్)

కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మచ్చుపహాడ్‌లో కుమారస్వామి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి మాట్లాడారు. అదే విధంగా బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మి కుమారస్వామి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మినారాయణ, బీఆర్ఎస్ ఉమ్మడి మండల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్దన్ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సైతం పరామర్శించారు.

సాంకేతిక సందడికి వేళాయె..

టెక్నోజియాన్-2025 కోసం 'నిట్' ముస్తాబు

- నేటి నుంచి 2 రోజుల పాటు ఉత్సవం
- దేశవ్యాప్తంగా వెయ్యి మంది విద్యార్థుల రాక
- వివిధ అంశాలపై 50 ఈవెంట్ల నిర్వహణ
- ముఖ్యఅతిథిగా హాజరవుతున్న చినాబ్ బ్రిడ్జి నిర్మాణ నిపుణురాలు ప్రొఫెసర్ మాధవీలత



వరంగల్ నిట్ టెక్నోజియాన్-2025 లోగో



హనుమకొండ, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): టెక్నోజియాన్-2025 (సాంకేతికోత్సవం) కోసం వరంగల్ నిట్ ముస్తాబైంది. శుక్ర, శనివారాల్లో (24, 25 తేదీల్లో) రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహించనున్న ఈ సాంకేతిక పండుగ నిర్వహణకు క్యాంపస్‌ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. దేశంలోని అన్ని ఎన్ఐటీల నుంచి వెయ్యి మందికిపై విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొననున్నారు. టెక్నోజియాన్‌లో వివిధ సాంకేతిక అంశాలకు సంబంధించి మొత్తం 50 ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఈ సారి టెక్నోజియాన్.. విద్యార్థుల్లోని సృజనాత్మకత, నవ ఆవిష్కరణల సరిహద్దులను మరింతగా విస్తరించబోతున్నది. ఈవెంట్లలో విజేతలకు రూ.2.60లక్షల నగదు అందజేయనున్నారు. ఉత్సాహమైన పోటీలు, సాంకేతిక ప్రదర్శనలు, విభిన్న ఈవెంట్లతో కూడిన ఈ సాంకేతిక ఉత్సవం యువ మేధావులకు మరింత ప్రేరణగా నిలవనున్నది. భారత యువతను ఒక దగ్గర చేర్చే టెక్నోజియాన్-2025 నిర్వాహకులు విద్యార్థులే కావడం గమనార్హం. ఈవెంట్ల నిర్వహణ, వైజ్ఞానిక ప్రసంగాలు, వినూత్న ఆవిష్కరణలు అన్నీ విద్యార్థుల పర్యవేక్షణలోనే జరుగుతాయి. గతంలో ఈ సాంకేతికోత్సవం మూడు రోజుల పాటు జరిగేది. గతేడాది నుంచి రెండు రోజులకు కుదించారు.

ప్రారంభోత్సవంలో వివిధ విషయాల ప్రస్తావన

ఉదయం 10 గంటలకు నిట్ క్యాంపస్‌లోని అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ (ఏఎల్‌సీ)లో టెక్నోజియాన్-2025 ప్రారంభోత్సవానికి బెంగళూరు ఐఐఎస్సీ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ వంతెన నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ మాధవీలత ముఖ్య అతిథిగా రానున్నారు. వరంగల్ నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధితో పాటు స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ కె. కిరణ్‌కుమార్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ) ప్రెసిడెంట్ ప్రొఫెసర్ హరిప్రసాద్ రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ (టెక్నికల్) ప్రొఫెసర్ యు.వెంకన్న తదితరులు పాల్గొంటారు. ప్రారంభోత్సవంలో తొలుత టెక్నోజియాన్ గురించి విద్యార్థులకు పరిచయం చేస్తారు. దీనిపైనే ప్రత్యేకంగా రూపొందించిన ఒక వీడియోను ప్రదర్శిస్తారు. అనంతరం ముఖ్య అతిథి జ్యోతి ప్రజ్వలన చేసి టెక్నోజియాన్‌ను ప్రారంభిస్తారు. సాక్ టెక్నికల్ ప్రధాన కార్యదర్శి టెక్నోజియాన్-2025 గురించి క్లుప్తంగా వివరిస్తారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ కిరణ్‌కుమార్ రెండు రోజుల పాటు జరిగే ఈ టెక్నోజియాన్‌లో విద్యార్థులు ప్రదర్శించే వివిధ ఈవెంట్లు, వాటి ప్రత్యేకతల గురించి వివరిస్తారు. తర్వాత నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి.మాధవీలత ప్రసంగిస్తారు. చినాబ్ బ్రిడ్జి నిర్మాణం, దాని ప్రత్యేకతలపై ప్రసంగిస్తారు.

తొలిరోజు 32 ఈవెంట్లు


టెక్నోజియాన్ మొదటిరోజు 32 ఈవెంట్లు జరుగుతాయి. క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లలో రాకెట్ కురాన, మెడార్ట్, లైడిటెక్ట్ జెస్టూర్ మెఖా వెహికిల్ నిర్వహిస్తారు. కోడ్ రెడ్ బ్లేజ్, నియాన్ క్రికెట్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో జెస్టూర్ డ్రిఫ్ట్ ది లాంచ్ ప్యాడ్ ముఖ్యమైన ఈవెంట్లు. ఈ సారి టెక్నోజియాన్‌లో మొదటిసారిగా వరంగల్ ట్రేడింగ్ రింగ్ పేరుతో ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.

దక్షిణ భారతంలోనే హైలెట్

వరంగల్ నిట్‌లో జరిగే ఈ సాంకేతికోత్సవానికి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. దేశంలో టెక్నోజియాన్‌ను మొదటి సారి ప్రారంభించిన ఘనత వరంగల్ నిట్‌కు దక్కుతుంది. 2006లో ప్రారంభమైన ఈ ఉత్సవం రెండు దశాబ్దాలుగా సాగుతోంది. దక్షిణ భారతదేశంలో పెద్దఎత్తున నిర్వహించే సాంకేతిక ఉత్సవం ఇదొక్కటే. ప్రతీ ఏడు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ వేడుకలో పాల్గొనడానికి దేశంలోని వివిధ నిట్ కళాశాలల విద్యార్థులు ఎంతో ఉత్సుకతో ఎదురుచూస్తుంటారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి సరికొత్త ఆవిష్కరణల ప్రదర్శనకు వేదికగా నిలిచే ఈ టెక్నోజియాన్ ఏ యేడుకాయేడు వినూత్న సాంకేతిక పోకడలతో మరింతగా విస్తరిస్తోంది. వివిధ రాష్ట్రాలు, వివిధ భాషలు, సంప్రదాయాలకు చెందిన విద్యార్థులంతా ఒకదగ్గర చేరి సాంకేతికంగా తమలో మెదిలే ఆలోచనలను, ఆవిష్కరణలను పరస్పరం పంచుకునే వేదికగా నిలిచే టెక్నోజియాన్ నిట్ క్యాంపస్‌లో ఒక మినీ భారతాన్ని ఆవిష్కరిస్తుంది. ఈసారి అన్ని కొత్త ఈవెంట్లనే ప్రదర్శించబోతున్నారు. విద్యార్థుల మేధాశక్తికి పరీక్షగా నిలిచే ఈ ఈవెంట్లన్నీ వర్తమాన సాంకేతిక విప్లవానికి ప్రతీకగా నిలవనున్నాయి. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని, ప్రజల అవసరాలు, దేశాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈవెంట్లు సరికొత్త సాంకేతిక ప్రపంచానికి స్వాగతం పలుకనున్నది.

ముఖ్య అతిథి మాధవీలత ప్రస్థానం

జమ్మూకశ్మీర్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ వంతెనను విజయవంతంగా నిర్మించడంలో కీలకపాత్ర పోషించిన ఐఐఎస్సీ (బెంగళూరు) ప్రొఫెసర్ మాధవీలత రాక్ ఇంజనీరింగ్‌లో స్పెషలిస్టు. చినాబ్ వంతెన నిర్మాణంలో ఒక జియోటెక్నికల్ కన్సల్టెంట్‌గా పదిహేడేళ్ల పాటు ఆమె పని చేశారు. మాధవీలత 1992లో జేఎన్‌టీయూ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్ చేశారు. ఈమె వరంగల్ నిట్ పూర్వ విద్యార్థి. నిట్‌లో ఎంటెక్ విద్యార్థిగా బంగారు పతకం సాధించారు. 2000లో ఐఐటీ మద్రాస్‌నుంచి జియోటెక్నికల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. మాధవీలత సివిల్ ఇంజనీరింగ్‌లో చేసిన కృషికి పలు అవార్డులు అందుకున్నారు. 2021లో ఇండియన్ జియోటెక్నికల్ సొసైటీ ఉత్తమ మహిళా జియోటెక్నికల్ పరిశోధకురాలిగా అవార్డును కైవసం చేసుకున్నారు.



మార్కెట్ దుస్థితిపై మండిపాటు



- పాలకుల నిర్లక్ష్యంపై రైతు సంఘాల ఆగ్రహం
- ఇప్పటికైనా స్పందించకుంటే దీక్షకు దిగుతామని హెచ్చరిక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వరంగల్ వ్యవసాయం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆసియాలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ దుస్థితిపై రైతు సంఘాలు భగ్గుమన్నాయి. పాలకుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని, రోజురోజుకూ మార్కెట్ ప్రతిష్ఠను దిగజార్చుతన్నారని ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురువారం నాడు 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన 'మార్కెట్ అంటే లెక్కలేదా?' అన్న కథనానికి రైతు సంఘాల నాయకులు స్పందించారు. రైతులకు మేలు చేయడమే తమ లక్ష్యం అంటూ వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలిచ్చే పాలకుల తీరుపై మండిపడ్డారు. ఇంత పెద్ద వ్యవసాయ మార్కెట్‌కు పాలకవర్గం లేకపోవడం, కనీసం కార్యదర్శిని నియమించక పోవడం, తగినంత సిబ్బంది లేకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడం.. తదితర సమస్యలపై అసహనం వ్యక్తం చేశారు.

కలెక్టరేట్ ఎదుట దీక్ష చేస్తాం..

రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు

ఏనుమాముల మార్కెట్ సమస్యలు పరిష్కరించకుంటే నవంబర్ మొదటి వారంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట దీక్షలకు దిగుతామని రైతుసంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ..మార్కెట్ సమస్యలను పరిష్కరించాలని అనేకమార్లు మార్కెటింగ్ శాఖాధికారులకు, కలెక్టర్‌కు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చి ఇచ్చి విసుగొచ్చిందని అన్నారు. రాష్ట్రంలో 172 మార్కెట్లకు పాలకవర్గాలను నియమించామని వ్యవసాయశాఖ మంత్రి గొప్పగా చెప్పుకుంటున్నారు కానీ.. అతిపెద్ద మార్కెట్‌కు మాత్రం పాలకవర్గాన్ని నియమించలేక పోయారని విమర్శించారు. లక్షలాది మంది రైతులు విక్రయించుకునే మార్కెట్ పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు.

మార్కెట్లను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దాపురం రమేష్



మార్కెటింగ్ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని అఖిలభారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దాపురం రమేష్ ఆరోపించారు. రైతుకు అండగా ఉన్నామంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మార్కెట్‌కు పాలకవర్గం లేకుండా, కనీస వసతులు కల్పించకుండా తమది రైతు రాజ్యమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్


మాట్లాడుతున్న శ్రీనివాస్

మార్కెట్ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రైతు సంఘం భవన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. రైతులకు న్యాయం జరగాలంటే మార్కెట్‌కు పాలకవర్గం, కార్యదర్శి, తగిన సిబ్బంది ఉండాలని అన్నారు. లేదంటే వ్యాపారులు రైతులను నిండా ముంచుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మేడారం పనుల్లో నాణ్యత లోపించొద్దు

ములుగు కలెక్టర్ దివాకర


మేడారంలో పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ దివాకర, అధికారులు

తాడ్వాయి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క- సారలమ్మల దేవస్థానం అభివృద్ధి పనులను నాణ్యత లోపించకుండా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టాలని అధికారులను ములుగు కలెక్టర్ దివాకర ఆదేశించారు. మేడారంలో జరుగుతున్న శాశ్వత అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. పూజారులు, అధికారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగం పెంచాలని ఆదేశించారు.

గద్దెల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావుతో అన్నారు. మహా జాతరకు ముందుగా పనులను పూర్తి చేయడానికి అధికారులు, పూజారులు సమన్వయంలో ముందుకు సాగాలని సూచించారు. దేవస్థానం చుట్టూ నిర్మించే ప్రాకారం, ఆర్చి గేట్ పిల్లర్ల నిర్మాణాలు ప్రణాళికల ప్రకారం పనులు చేపట్టాలని అన్నారు. రోజువారీగా తల్లుల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు.

స్థానిక రైతులతో అదనపు కలెక్టర్ భేటీ

స్థానిక గిరిజన రైతులతో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్‌జీ మేడారంలని ఐటీడీఏ అతిథి గృహంలో గురువారం సమావేశమయ్యారు. మేడారం దేవస్థానం అభివృద్ధికి అవసరమయ్యే భూ సేకరణపై చర్చించారు. 19.27 ఎకరాల భూమిలోని రైతులతో మాట్లాడుతూ మేడారం దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని కోరారు. భూమి నష్టపోయే రైతుల వివరాలను సేకరించారు. ప్రభుత్వం చెల్లించే పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతులు ఆమోదం తెలిపితే కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకటేశ్, ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులు, దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పూజారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సీతంపేట.. పూల వనమాయే

- గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మ
- ముగిసిన నేతకానీల దీపావళి బతుకమ్మ
- ఆటపాటలతో సందడిగా మారిన చెరువు గట్టు

హసన్‌పర్తి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే వినూత్న రీతిలో మూడు రోజుల పాటు నిర్వహించే సీతంపేట నేతకాని కులస్తుల దీపా వళి బతుకమ్మ వేడుకలు గురువారం ముగిశాయి. కుటుంబసభ్యులంతా ఉదయమే కేదారీశ్వరస్వామి వ్రతం ముందు కూర్చొని నేతకాని కుల స్తులు రంగురంగుల పూలను సేకరించి తెచ్చిన పూలతో బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేశారు. పసుపు, కుంకుమలతో కలిపి చేసిన గౌరమ్మను బతుకమ్మపై ఏర్పాటు చేసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. సాయంత్రం మహిళలు బతుకమ్మలతో ఇంటి నుంచి బయలుదేరగా పురుషులు కోలాటాలతో ఊరేగింపులో పాల్గొని ఆటపాటలతో అలరించారు. దీంతో సీతంపేట పూల సింగిడిని తలపించింది.

వైభవంగా బతుకమ్మ వేడుకలు

మహారాష్ట్ర నుంచి వలస వచ్చిన నేతకాని కులస్తులు మాత్రమే జరుపుకునే దీపావళి బతుకమ్మ వేడుకలకు జిల్లాలోనే ప్రత్యేకత సంతరించుకుంది. దీపావళి పర్వదినం నుంచి మూడు రోజుల పాటు నేతకాని కులస్తులు స్త్రీ, పురుషులు వేరువేరుగా జరుపుకునే ఈ దీపావళి బతుకమ్మ వేడుకలకు ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన నేతకాని కులస్తులు, వారి బంధువులు పెద్దఎత్తున సీతంపేటకు తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మూడో రోజు నేతకాని కులస్తులు మహిళలు మాత్రమే జరుపుకునే చివరి రోజు పండుగలో తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మను కేదారీశ్వరస్వామి ముందు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులంతా ప్రత్యేకంగా పూజించారు. అనంతరం బతుకమ్మతో పాటు పసుపు, కుంకుమలతో చేసిన గౌరమ్మను, రకరకాల పిండి పదార్థాలను (సద్దిని) వెంట తీసుకొని మహిళలు ఊరేగింపుగా ఊరు శివారులోని చెరువు గట్టుకు చేరుకున్నారు. దీంతో చెరువు పరిసర ప్రాంతమంతా సందడిగా నెలకొంది. మహిళలంతా చెరువు గట్టున చేరి బతుకమ్మలను ఒక్కచోట చేర్చి బతుకమ్మ పాటలతో సంబురంగా గడిపారు. అనంతరం బతుకమ్మలతో తీసుకువచ్చిన గౌరమ్మ (పసుపు ముద్ద)ను మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. రకరకాల పిండి పదార్థాలతో చేసిన తీపి పదార్థాలు (సద్దిని) ఒకరికొకరు తినిపించుకొని బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. దీంతో మూడు రోజుల నేతకాని కులస్తుల దీపావళి బతుకమ్మ వేడుకలు ముగిశాయి.


బతుకమ్మ ఆడుతున్న నేతకాని కులస్తులు


బతుకమ్మలను తీసుకొని చెరువు వద్దకు వెళ్తున్న మహిళలు

సీడ్ తీసుకొని ముఖం చాటేశారు..

- పర్వతగిరిలో లబోదిబోమంటున్న రైతులు
- డీలర్‌పై చర్యలు కోరుతూ పోలీసులకు ఫిర్యాదు


పర్వతగిరిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

పర్వతగిరి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మహేంద్ర సీడ్ కంపెనీకి విత్తనాలు పండించి ఇచ్చి నెలలు గడుస్తున్నా డబ్బులు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. డీలర్ మాటలు నమ్మి సాగు చేస్తే తమకు రిక్తహస్తాలే మిగిలాయని ఆవేదన చెందుతు న్నారు. న్యాయం కోరుతూ గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లోని సుమారు 100 మంది రైతులు మహేంద్ర సీడ్ కంపెనీ విత్తనాలను తీసుకుని సాగుచేశారు. మహేంద్ర, హెచ్ఎంటీ, దివ్యశ్రీ, జయశ్రీ అనే నాలుగు రకాల సన్న విత్తనాలను పంపిణీ చేశారు. మహేంద్ర కంపెనీ సీడ్ 80 ఎకరాలు, హెచ్ఎంటీ 80 ఎకరాలు, దివ్య శ్రీ సీడ్ 50 ఎకరాలు, జయశ్రీ సీడు 20 ఎకరాల్లో సాగుచేశారు. ప్రభుత్వం కొనే మద్దతు ధర రూ. 500 బోనస్‌తో పాటు అదనంగా రూ.100 ప్రతీ క్వింటాకు చెల్లిస్తానని పర్వతగిరిలోని ఓ డీలర్ చెప్పడంతో అతడి మాటలను నమ్మి సాగు చేసినట్టు రైతులు చెబుతున్నారు. తమ నుంచి రూ.కోటి 30 లక్షల విలువ గల వరి ధాన్యాన్ని తీసుకెళ్లి డబ్బులు చెల్లించకుండా ఐదు నెలలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని రైతులు చెబుతున్నారు. డబ్బులు ఇవ్వాలని గతంలో పలుమార్లు కోరగా, డీలర్ తన కుటుంబసభ్యులతో పోలీసులకు ఫిర్యాదు చేసి బెదిరింపులకు దిగినట్లు చెపుతున్నారు. దీనిపై బాధిత రైతులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, మహేంద్ర సీడ్ కంపెనీ వారు డబ్బులిచ్చినా కిందిస్థాయిలోని వారు నొక్కేసినట్టు అనుమానాలున్నాయని రైతులు చెబుతున్నారు.

దిగుబడి రాలేదు.. డబ్బులు ఇవ్వలేదు..

రావుల రాజు, పర్వతగిరి



నాకు సొంతంగా ఎకరం వ్యవసాయ భూమి ఉంది. మరో తొమ్మిది ఎకరాలు కౌలుకు చేస్తున్నా. పది ఎకరాల్లో మహేంద్ర కంపెనీ సీడు వేశాను. ఎకరానికి 40 బస్తాల దిగుబడికి బదులు 25 బస్తాలే వచ్చాయి. వచ్చిన వాటిని డీలర్‌కు ఇచ్చాను ఇంకా డబ్బులు ఇవ్వలేదు.

రైతుల ఫిర్యాదు వాస్తవమే..

బోగం ప్రవీణ్ కుమార్, ఎస్సై పర్వతగిరి

రైతులకు త్వరగా డబ్బులు ఇవ్వాలని చెప్పాం. గతంలో సైతం విషయం మా దృష్టికి వచ్చింది. రైతులు సంయమనం పాటిస్తే న్యాయం చేస్తాం. అనుకున్న సమయానికి డబ్బులు చెల్లించకపోతే సదరు వ్యక్తులపై కేసు నమోదు చేస్తాం.

బీసీ రిజర్వేషన్లలో ప్రధాని జోక్యం చేసుకోవాలి

బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు


మీడియాతో మాట్లాడుతున్న తిరునహరి శేషు

బాలసముద్రం, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో జోక్యం చేసుకోవాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గురువారం హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన లేఖను విడుదల చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్న బిల్లుపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం, రిజర్వేషన్లు తగ్గిపోయిన పరిణామాలను లేఖలో వివరించారు. రాజకీయ ప్రాతినిధ్యంలో ఎంబీసీలకు, సంచార జాతులకు జరిగిన అన్యాయాన్ని కూడా లేఖలో వివరించారు. మహిళా బిల్లు, ఎస్సీ వర్గీకరణ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం చూసిన చొరవ విధంగానే తెలంగాణ బీసీల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధాని జోక్యం చేసుకొని బీసీలకు న్యాయం చేయాలని లేఖలో ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని పార్లమెంట్‌ను వేదికగా చేసుకొని పోరాడి రిజర్వేషన్లు సాధించాలని ఆయన కోరారు.

బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఏదునూరి రాజమొగిలి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా బిల్లు ఆమోదం పొందనప్పటికీ బీసీల్లో చైతన్యం వచ్చిందని, భవిష్యత్తులో ఇది బీసీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు మాట్లా డుతూ.. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినా బీజేపీ రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లును ఆమోదించే విధంగా రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు కృషిచేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఇంకా డాక్టర్ గడ్డం కృష్ణయ్య, ఎర్రబోజు రమేష్, బుట్టి శ్యాంయాదవ్, చిన్నాల యశ్వంత్, దామెరకొండ కొమురయ్య, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాథ్స్‌లో సమీనా ఆఫ్రీన్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): కాకతీయ వర్సిటీ మ్యాథ్స్ విభాగం పరిశోధకురాలు సమీనా ఆఫ్రీన్ డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు గురువారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ సమీనా ఆఫ్రీన్‌కు డాక్టరేట్ ప్రకటించినట్లు తెలిపారు. 'ఏ స్టడీ ఆన్ అనలిటిక్స్ హైరార్కి ప్రొసెస్ (ఏహెచ్‌పీ): అండ్ ఫజి అనలిటిక్స్ హైరార్కి ప్రొసెస్ (ఎఫ్ఏహెచ్‌పీ) ఇన్ ఎడ్యుకేషనల్ ఇన్సిస్టిట్యూట్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ట్రాన్స్ పోర్టేషన్ ప్రాబ్లమ్స్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ సాధించారు. కేయూ మ్యాథ్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎం.తిరుమలదేవి పర్యవేక్షణలో సమీనా ఆఫ్రీన్ పరిశోధన పూర్తి చేశారు. హనుమకొండ వడ్డెపల్లి ప్రాంతానికి చెందిన సమీనా ఆఫ్రీన్ కిషన్‌పురలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో మ్యాథ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సమీనా ఆఫ్రీన్ వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలంతో పాటు ఇతర అధ్యాపకులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



దేశాయితండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చిలుపూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు



దాసన్నగూడెంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు



సముద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్య-శిరీష్ రెడ్డి

చిలుపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : ధాన్యాన్ని విక్రయించే విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి సంపూర్ణ మద్దతు ధర పొందాలని చిలుపూర్ గుట్ట దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సూచించారు. గురువారం మండలంలోని నష్కల్, దేశాయితండా, కృష్ణాజీగూడెం, ఫతేపూర్, రాజవరం తదితర గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్యరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రావు మాట్లాడుతూ, పూర్తిగా ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించి ప్రభుత్వం ప్రకటించిన రూ 2389ల మద్ధతు ధరతో పాటు, సన్నరకం ధాన్యానికి మరో రూ 500ల బోనస్‌ను పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబటి కిషన్‌రాజ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డమీది సురేశ్, మాజీ ఎంపీటీసీ సాదం నర్సింహులు, బొమ్మిశెట్టి బాలరాజు, కాలువ కృష్ణారెడ్డి, ఏఈవో వినయ్‌కుమార్, పీఏసీఎస్ సీఈవో ఎమ్డీ మఖ్దూం, మాజీ జడ్పీటీసీ స్వామినాయక్, భూక్య శ్రీనివాస్, ఇసురం కృష్ణ, భూక్య వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

● రఘునాథపల్లి : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజో డు రాంబాబు అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశానుసారం మండలంలోని అశ్వరావుపల్లి, చర్లతండా, పొట్టిగుట్టబడి తండా, మేకలగట్టు, మండేలగూడెం, దాసన్నగూడెం, సోమయ్యకుంట తండాలో ఐకేపీ ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో నామాల బుచ్చయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తోటకూరి రమేష్, పర్శ సిద్దేశ్, బంద కుమార్, నాయకులు చెంచు రమేష్, లోనే శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లాభాలు పొందాలని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలకుంట్ల లావణ్య-శిరీష్ రెడ్డి కోరారు. గురువారం మండలంలోని సముద్రాల, రంగరాయగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, సీఈవో మగ్దుం అలీ, నాయకులు బాస్కుల కిరణ్, వీరగోని రాజు, గుండె నర్సయ్య, చింత ఎల్లయ్య, జితేందర్, అనిల్ రెడ్డి, సత్యనారాయణ, తోట అంజయ్య, సోమేశ్వర్, సిబ్బంది రాంప్రసాద్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని స్టేషన్‌ఘన్‌పూర్ వ్యవసా య మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఏపీఎం ప్రసాద్, సీసీ సహదేవ్. వీవోఏలు లలిత, మంజుల, స్వరూప పాల్గొన్నారు. మండల లంలోని అక్కపల్లిగూడెం గ్రామంలో జై కిసాన్ మార్కెటింగ్ పరస్పర సహకార సంఘం (మాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మేడిద భూపాల్ ప్రారంభించారు.

పీహెచ్‌సీల్లో ప్రసవాలపై ప్రత్యేక దృష్టి

కొడకండ్ల, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో, కొడకండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ హరికృష్ణ ముఖ్యమైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పీహెచ్‌సీ పరిధిలోని అన్ని సబ్‌సెంటర్లు మరియు సీహెచ్‌సీ సిబ్బంది హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై ప్రధానంగా సమీక్షించారు. వీటితో పాటు ముఖ్యంగా సురక్షితమైన ప్రసవాల కోసం పీహెచ్‌సీలలో నిర్వహించాల్సిన డెలివరీల సంఖ్యను పెంచడంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, గర్భిణులను ప్రసవం కోసం ఆసుపత్రులకే తీసుకువచ్చేలా సిబ్బంది కృషి చేయాలని డాక్టర్ హరికృష్ణ ఆదేశించారు. మాతా శిశు సంరక్షణ, రోగ నిరోధక టీకాలు, అంటు వ్యాధుల నియంత్రణ వంటి జాతీయ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఎంతవరకు అమలు అవుతున్నాయో సమీక్షించి, మెరుగుదల కోసం దిశానిర్దేశం చేశారు. సబ్‌సెంటర్లు, సీహెచ్‌సీ సిబ్బంది మధ్య సమన్వయాన్ని పెంచి, గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకొని, ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసి, మాతా శిశు మరణాల రేటును తగ్గించే దిశగా చర్యలు చేపట్టాలని డాక్టర్ హరికృష్ణ సూచించారు.

పశువైద్య సేవలను వినియోగించుకోవాలి



పశువుకు టీకా వేస్తున్న పశు వైద్యాధికారి డాక్టర్ అనేష్‌కుమార్

చిలుపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో చేపడుతున్న గాలికుం టు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని రైతులు సద్విని యోగం చేసుకో వాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ మూడికె అనేష్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని చిన్నపెండ్యాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనేష్ కుమార్ మాట్లాడుతూ సీజనల్‌గా సంక్రమించే వ్యాధుల పట్ల గొల్లకురుమలు, పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని, రోగాలు సోకినట్లు గుర్తిస్తే తక్షణమే తమ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, సిబ్బంది సుధాకర్, ఫయాజ్, మోయిన్‌పాషా, సదానందం, దూడల రాజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గో రక్షకుడిపై దాడి చేసిన వారిని శిక్షించాలి



ఏవోకు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

జనగామ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): గోరక్షకుడు ప్రశాంత్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ నాయకులు గురువారం కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టి అనంతరం కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సౌడ రమేశ్ మాట్లాడుతూ గోరక్షకుడు ప్రశాంత్‌పై ఎంఐఎం నాయకుడు ఇబ్రహీం దాడి చేయడం సరైందికాదని మండిపడ్డారు. ప్రశాంత్‌పై దాడిని ఖండిస్తూ డీజీపీ కార్యాల యానికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు అరెస్టు చేయడం సరికాదని వెంటనే రామచంద్రరావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉడుగుల రమేశ్, శివరాజ్ యాదవ్, భాగాల నవీన్‌రెడ్డి, దేవర ఎల్లయ్య, రామ్‌కోటి, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- టీపీఎస్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల కుమార్



మాట్లాడుతున్న టీపీఎస్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కుమార్

జఫర్‌గఢ్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కళాకారులను గుర్తించి ఆదుకోవాలని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కళాకారుల సంఘం(టీపీఎస్‌కేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కుడుముల కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జఫర్‌గఢ్‌లో కళాకారుల సంఘం జిల్లా ప్రతినిధుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కుమార్ మాట్లాడుతూ కళాకారులు పాలకుల ఆదరణ లేక దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. కొద్ది మంది కళాకారులను మాత్రమే ప్రభుత్వం గుర్తించి వారికి పెన్షన్ అందిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంస్కృతిక కళాకారులకు గుర్తింపు కార్డులను అందించి పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పలు దేవాల యాలు, టూరిస్టు ప్రదేశాల్లో కళావేదికలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం కళాకారులు సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. కాగా, సమావేశంలో సాంస్కృతిక కళాకారులు, సంఘం ప్రతినిధులను సన్మానించారు. సమావేశంలో టీపీఎస్‌కేఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రొయ్యల రాజు, వర్కింగ్ ప్రసిడెంట్ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొయ్యడ చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి బొజ్జ ఇందు, సహాయ కార్యదర్శి రజి, కోశాధికారి రాధిక, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోలి కవిత, జిల్లా అధ్యక్షుడు మాచర్ల నీల, ప్రధాన కార్యదర్శి గాదె అరుణ, రొడ్డ తార, బోడ సంధ్యారాణి, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నాయకుల సమక్షంలో చంద్రయ్య కుటుంబీకులకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్‌గఢ్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన మండలంలోని కూనూరుకు చెందిన పారుపల్లి చంద్రయ్య వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్‌వోసీ చెక్కును స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందించారు. నిరుపేద అయిన చంద్రయ్య తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. అతడి, వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయానికి కుటుంబీకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియంను కోరడంతో స్పందించిన ఆయన ప్రభుత్వం తరఫున ముందస్తుగా రూ.5లక్షలు మంజూరు చేయించి ఆ చెక్కును గురువారం హనుమకొండలోని తన నివాసంలో నాయకుల సమక్షంలో చంద్ర య్య కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శిరబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గడ్డం లత ధనుంజయ్, నేతలు కాటం రాజిరెడ్డి, నెల్లుట్ల అజయ్‌కుమార్, కాం గ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాట్ల అశోక్, ఇల్లందుల బాబు, బుల్లె సురేశ్, పాపయ్య, సతీష్, భీమరాజు, నవీన్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పట్టించుకోని సర్కారు

జఫర్‌గఢ్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : రైతుల ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీజేపీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేశ్‌గౌడ్ విమర్శించారు. గురువారం జఫర్‌గఢ్‌లో జరిగిన బీజేపీ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైనా ఇంకనూ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. యాసంగి ధాన్యానికి బోనస్ డబ్బులను ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆశించిన రైతులు నేడు కష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. యూరియా, సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. రైతుల పంటలకు సాగు నీరందిస్తానని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆచరణలో శూన్యమన్నారు. రైతులకు బకాయి బోనస్ డబ్బులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నాగేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. బీజేపీ మండల నాయకులు మేరుగు రామరాజు, ఎస్.రమేశ్, మారపల్లి రవి, గిరగోని యాదగిరి పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బెల్లపు శ్రీనివాస్ (55) ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్‌తో కలిసి పదోతరగతి వరకు చదువుకున్న మిత్రులు ముందుకు వచ్చి రూ 60,000 సేకరించి గురువారం హైదరాబా ద్‌లోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు నగదు అంద జేసి కుటుంబానికి అండగా నిలబడ్డారు. రానున్న రోజుల్లో మృతు డి కుటుంబానికి అండగా నిలబడుతామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. రామచంద్ర చారి, ప్రతాప్ రెడ్డి, మల్లం భాస్కర్, మారాపాక భాస్కర్, అంజనేయులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కాశీంకు సన్మానం



ప్రొఫెసర్ కాశీంతో రజక సమితి నాయకులు

లింగాలఘణపురం, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రచ్చకెక్కని రజకులు టైటిల్‌తో రజకుల జీవనవిధానంపై వీడియో రూపొంది ంచిన ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీంను గురువారం లింగాలఘణపురం మండల కేంద్రానికి చెందిన రజకరిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరయ్య ఘనంగా సన్మానించారు. ఆర్ట్స్ కళాశాలలోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన రజక రిజర్వేషన్ సమితి నాయకులు రజకుల సమస్యలను ప్రజలకు సోషల్‌మీడియా ద్వారా ప్రజలకు వివరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రజకుల సమస్యలపై పోరాడాలని తెలిపారు.

మెడికల్ కళాశాలలో పోస్టులకు ఆహ్వానం

జనగామ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగమణి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 4 ప్రొఫెసర్ పోస్టులు, 12 అసోసియేట్ ప్రొఫెసర్లు, కాంట్రాక్ట్ బేసిక్ ద్వారా 13 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 23 సీనియర్ రెసిడెంట్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి గల వారు నవంబరు 5న ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు చంపక్‌హిల్స్‌లోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లో దరఖాస్తులు చేసుకోగలరని తెలిపారు.

జీ ప్లస్ వన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్లు

జనగామ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): జీ ప్లస్ వన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతించిందని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ ప్లస్ వన్ పద్ధతిలో నిర్మాణం చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందన్నారు. కనీస ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని, కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ. లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్ నిర్మించాక మరో రూ. లక్ష, గోడలు నిర్మించాక రూ. 2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును ప్రభుత్వం విడుదల చేస్తుందని తెలిపారు.

కార్పొరేట్ సంస్థలను పోషిస్తున్న కేంద్రం

పాలకుర్తి, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి) : దేశంలో కార్పొరేట్ సంస్థలను కేంద్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాలులో నిర్వహించిన సీఐటీయూ మండల స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విజేందర్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి కార్మికులు శ్రమను దోపిడీ చేయడం వల్ల అదాని ఆస్తులు పెరిగిపోయాయని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాసంపల్లి నాగయ్య, గంపల కుమార్, తోట రాజు, సుశీల, నిర్మల, రామలక్ష్మీ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ

జనగామ కల్చరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి క్రీడల్లో జనగామ జిల్లా గురుకుల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. ఈనెల 16, 17, 18 తేదీలలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు మైత్రిగ్రండ్ మినీ స్టేడియంలో అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో మండలంలోని పెంబర్తిలో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో టెన్త్ క్లాస్ విద్యార్థి కాలేరు రాంచరణ్ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి గెలుచుకున్నాడు. రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున పాల్గొన్న రాంచరణ్‌ను గురువారం ప్రిన్సిపాల్ డి.చంద్రమౌళి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి

చిలుపూర్, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాల్లో ఇప్పటికే ప్రారంభించిన ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యం సేకరణను (తూకం) ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రోజూ కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పోసిన ధాన్యం తడిసిపోతోందని, తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. ఏఈవోలు సత్వరమే రైతులకు టోకెన్లు పంపిణీ చేసి కాంటాలు నిర్వహించాలని కోరారు. అలాగే సాదాబైనమాల కింద దరఖాస్తు చేసుకున్న రైతుల అర్జీలను పరిశీలించి తక్షణమే పట్టాదారు పాస్‌బుక్‌లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఊరడి లింగయ్య, మూడికె భీమయ్య, ఆవుల ప్రభాకర్ పాల్గొన్నారు.

బోధనా సామగ్రి అందజేత

జనగామ కల్చరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు బోధనాసామగ్రి వితరణ చేసి ఓ సాఫ్ట్‌వేర్ తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పట్టణానికి చెందిన గోళి మాళవిక తన కూతురు నైరా పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు బోధనా సామగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురిజాల శంకర్‌రెడ్డి మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఉన్నత స్థితిలో ఉన్నవారు పేద పిల్లల కోసం వారిలో చదువు నాణ్యత కోసం ప్రోత్సాహం కల్పించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాళవిక సోదరుడు హరీష్, ఉపాధ్యాయులు రాములు, చాడ రవి, అమతుల్ ఆలియా, అన్నపూర్ణ, హిమబిందు, భగవాన్‌రెడ్డి, నర్సింహులు, షఫి అహ్మద్, శ్రీనివాస్, రహత్ సుల్తానా, పర్వీన్, తాజుద్దీన్, శాంతి, శాంతా, రాజేశ్వర్, ఫ్లోరి ఎలిజబెత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావులేకుండా చూసుకోవాలి



సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

బచ్చన్నపేట, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో అక్రమాలకు తావులేకుండా చూసుకోవాలని ఏపీడీ చంద్రశేఖర్‌రావు అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో 17వ విడత సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులు, సామాజిక తనిఖీ నివేదికలను చదివి వినిపించారు. మస్టర్లు సరిగా రాయకపోవడం, పనుల మంజూరు వివరాలు సరిగా లేకపోవడం, ఆదివారం పనులు చేయించటంపై గందరగోళం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా ఉపాధి హామీలో ఏపీవో, టీఏ, సీవో, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు రూ. 2.78 లక్షలు జరిమానా విధించి, రికవరికి ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అంబికాసోని, ఎంపీడీవో మమతాభాయి, ఎంపీవో మల్లిఖార్జున్, ఏపీవో కృష్ణ, ఈసీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : జనగామ
Jangaon ACO - 9985425870,
Jangaon - 1 SR - 9963609296,
St. Ghanpur - SR - 9652383080,
ACM - 9985411664

బీసీ నాయకుల ముందస్తు అరెస్టు



జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న బీసీ నాయకులు

జనగామ రూరల్, అక్టోబరు 23(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ నాయకులు రాజ్‌భవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో జనగామ పోలీసులు బీసీ నాయకులను గురువారం ముందస్తు అరెస్టు చేసి జనగామ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. బీసీ రిజర్వేషన్లు కల్పించేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. అరెస్టు అయిన వారిలో మంగళంపల్లి రాజు, జాయ మల్లేశ్, అంజనేయులు, చింతకింది మల్లేశ్, మల్లిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

● తరిగొప్పుల : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముట్టడికి వెళ్తున్న బీసీ సంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేవరకు తమ పో రాటం ఆగేది లేదన్నారు. మండల నాయకులు చిలువేరు లింగం, ఏదు నూరి నర్సింహులు, బూస యాదయ్య, పోషయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

●చిలుపూర్ : బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. గురువారం రాజ్‌భవన్ ముట్టడి నేపథ్యంలో మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన బీసీ సంక్షేమసంఘం మండలాధ్యక్షుడు బత్తుల రాజన్‌బాబుతో పాటు, మరికొందరిని అదుపులోకి తీసుకుని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : బీసీ సంఘాలు తలపెట్టిన బీసీ మహాగర్జన సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీసీ నాయకులు తరలి వెళ్లకుండా మండల పరిధిలోని బీసీ నాయకులను పోలీసులు గురువారం మందస్తు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీల హక్కులు సాధించే వరకు పోరాటం చేసి తీరుతామని, అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని తెలిపారు. బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాడుదామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాండ్ల దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల, స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్‌స్టేషన్లలో బీసీ నాయకులు